# ప్రజాపాలన హైదరాబాద్ ప్లస్

డిసెంబర్ 17- 2018
సోమవారం
పేజీలు:8

హైదరాబాద్,రంగారెడ్డి,నల్లగొండ,మహబూబ్‌నగర్,ఖమ్మం,ఆదిలాబాద్,నిజామాబాద్,కరీంనగర్,మెదక్,వరంగల్, పెద్దపల్లి


# వణికిస్తున్న చలి

## మూడు రోజులుగా వాతావరణంలో మార్పులు పెరిగిన చలి తీవ్రత

మందమర్రి డిసెంబర్ 16 (ప్రజాపాలన) చలి వనికిస్తుంది. వారం కిందటి వరకు మబ్బులు పట్టడంతో చలి ప్రభావం అంతగా కనిపించలేదు. మూడు రోజులుగా చలి తీవ్రత ఎక్కువైంది మూడు నాలుగు రోజుల నుంచి ఉష్ణోగ్రతలు తగ్గుతూ వస్తుండటంతో వాతావరణంలో భారీగా మార్పులు చోటు చేసుకున్నాయి. పెరిగిన చలితో పిల్లలు. వ ృద్ధులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. జనం ఇళ్ళు వదిలి బయటకు రావాలంటేనే జంకుతున్నారు. సాయంత్రం ఆరు గంటల వరకే ఇళ్లకు చేరుతున్నారు. విపరీతమైన చలితో ఉదయం వేళ వ్యాపారాలు చేసుకునే వారు. ఉద్యోగ రీత్యా రాకపోకలు సాగించే వారు పడరాని పాట్లు పడుతున్నారు. గ్రామాల్లో చలి మంటలు వేసుకుని కాస్త ఉపశమనం పొందుతుండగా. పట్టణాల్లోమాత్రం ఉన్ని దుస్తుల వాడకం పెరిగిందనే చెప్పవచ్చు మరో రెండు రోజులు చలి తీవ్రత ఇలాగే కొనసాగే అవకాశాలున్నాయి.



## నల్లగొండ లోక్ సభ సీటుకు పోటీ చేస్తా: కోమటిరెడ్డి



నల్లగొండ: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయినా కార్యకర్తలు అధైర్య పడొద్దనీ, ఏ సమస్య వచ్చినా తాను ఆదుకుంటానని కాంగ్రెస్ నేత కోమటి రెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. గత 20 ఏళ్లుగా తాను ప్రజాసేవ చేస్తున్నానని, తన జీవితం ప్రజలకే అంకితమని వ్యాఖ్యానించారు. 2019 లోక్ సభ ఎన్నికల్లో తాను పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు. నల్లగొండ లోక్ సభ స్థానం నుంచి పోటీ చేస్తానని పార్టీ చీఫ్ రాహుల్ గాంధీకి చెప్పాననీ, అందుకు రాహుల్ సైతం అంగీకరించారని కోమటిరెడ్డి అన్నారు.త్వరలోనే రాష్ట్రంలో పంచాయితీ ఎన్నికలు జరగనున్నాయనీ, ఈ సర్పంచ్ ఎన్నికలను కాంగ్రెస్ శ్రేణులు సవాలుగా తీసుకుని పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం పంచాయితీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. గత ఐదేళ్లలో పంచాయితీలకు తగినన్ని నిధులు ఇవ్వలేదనీ, కేంద్రం పంపిన నిధులను సైతం దారి మళ్లించారని ఆరోపించారు. నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీచేసిన కోమటిరెడ్డి టీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి చేతిలో ఓటమి పాలయ్యారు.

## తల్లి మందలింపుతో
# కుమార్తె ఆత్మహత్య

### చరవాణి లాక్కోవడంతో ఘాతుకం!



శంకర్‌పల్లి, చరవాణి ఎక్కువగా వాడుతున్నావని తల్లి మందలించడంతో మనస్తాపానికి గురై ఓ యువతి ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుని మ ృతి చెందిన సంఘటన శనివారం రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం కొండకల్‌లో చోటుచేసుకుంది. శంకర్‌పల్లి ఎస్సై సంజీవ్ వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పుణ్యవతి కుమార్తె ఎన్.శ ృతి(20) వట్టినాగులపల్లిలోని ఎస్.ఎస్.జే ఇంజినీరింగ్ కళాశాలలో ఈసీఈ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. తరచూ చరవాణిలో మాట్లాడుతుండటం, చాటింగ్ చేస్తుండటం గమనించిన తల్లి శుక్రవారం చరవాణి లాక్కొని మందలించింది. దీంతో మనస్తాపానికి గురైన ఆమె శనివారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకుంది. తీవ్ర గాయాలు కావడంతో సంఘటన స్థలంలోనే మ ృతి చెందింది. సీఐ లింగయ్య సంఘటనా స్థలానికి చేరుకొని మ ృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు

## 50 శాతానికి లోబడే
# ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు

హైదరాబాద్: పంచాయతీ ఎన్నికల్లో 50 శాతానికి లోబడే ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు ఉంటాయని, సుప్రీంకోర్టు విధించిన పరిమితికి మేరకు రిజర్వేషన్‌ల అమలు కోసం అర్డినెన్స్ జారీ చేసినట్లు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. ఎస్సీ, ఎస్టీలకు జనాభా దామాషా రిజర్వేషన్లు ఉంటాయని, ఎస్సీ, ఎస్టీ మినహాయిస్తే బీసీలకు 23 శాతంగా రిజర్వేషన్లు ఉంటాయని, జనవరి 10లోగా ఎన్నికలకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది.

## కెటిఆర్‌కు గంగపుత్రుల అభినందనలు



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర సమితి కార్య నిర్వాహక అధ్యక్షుడిగా ఎన్నికైన కేటీఆర్ కు తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దీటి మల్లయ్య వారి కార్యవర్గం టీఆర్ఎస్ భవనంలో శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ పార్టీ విజయదుందుభి మ్రోగించడం పట్ల హర్షాతిరేకం వ్యక్తం చేస్తూ నలభై రెండు ఏళ్ల తర్వాత గంగపుత్రుడు మరలా శాసనసభలో ప్రవేశించడం పట్ల ఆనందాన్ని వ్యక్తపరుస్తూ ధన్యవాదాలు తెలిపారు. ముషీరాబాద్ ఎమ్మెల్యేగా ఎన్నికైన ముఠా గోపాల్ కు సముచిత మంత్రి పదవి, గతంలో చెప్పినట్లు ఐదో తరగతి తెలుగు ఉపవాచక%శీ%లో ఉన్న ముత్తి రాశులు అన్న పదం తొలగింపు , తదితర విషయాలు కెటిఆర్ ద ృష్టికి తీసుకొచ్చారు . కార్యక్రమంలో మేయర్ బొంతు రామ్మోహన్ , మహిళా అధ్యక్షురాలు ఏకే స్వరూప , కోశాధికారి నరహరి , కార్యదర్శి దేవేందర్, అధికార ప్రతినిధి పాక మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రబెల్లికి శుభాకాంక్షలు తెలిపిన సంచార జాతుల సంఘం



తొర్రూరు మహబూబాబాద్/ (ప్రజాపాలన): పాలకుర్తి నియోజకవర్గ ఎంఎల్ఏ ఎర్రబెల్లి దయాకరరావుకు శుభాకాంక్షలు తెలిపిన మహబూబాబాద్ సంచార జాతుల జిల్లా అధ్యక్షుడు అధ్యక్షుడు మహంకాళి భూపతికుమార్, రమేష్, వినోద్, అశోక్, సంచార జాతుల అభివ ృద్ధి కోసం మీరు పాటుపడాలని ఎర్రబెల్లిని కోరుకున్నారు.

# కేసీఆర్ ఆశీస్సులు తీసుకున్న శ్రీకాంత్ గౌడ్



ఆత్మకూరు ఎం , ప్రజాపాలన న్యూస్ :- తెలంగాణ రాష్ట్రానికి వరుసగా రెండోసారి ముఖ్యమంత్రి అయిన తెరాస అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు గారిని మర్యాద పూర్వకంగా కలిసిన మండల పరిధిలోని రాఘవ పురం గ్రామానికి చెందిన తెరాస విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి తోనుపునూరి శ్రీకాంత్ గౌడ్ గారు ప్రగతి భవన్ లో కలిసి శుభాకాంక్షలు తెలియజేసి , కేసీఆర్ గారి దగ్గర ఆశీస్సులు తీసుకున్నారు.

## మద్దిమడుగు ఆంజనేయ స్వామిని దర్శించుకున్న ఉమామహేశ్వర దేవస్థానం చైర్మన్ సుధాకర్

అచ్చంపేట డిసెంబర్16 పదర మండలంలోని నల్లమల్ల అటవీ ప్రాంతంలో మద్దిమడుగు గ్రామంలో వెలసిన శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దైవ క్షేత్రాన్ని ఆదివారం రోజు ఉమామహేశ్వరదేవస్థాన చైర్మన్ శ్రీ కందురి.సుధాకర్ దంపతులు దర్శించుకున్నారు తదనంతరం చైర్మన్ దంపతులను అలయ ప్రధాన అర్చకులు వీరయ్యశాస్త్రి అలయ ఈఓ సత్యనారాయణ, జైపాల్ రెడ్డి , శాల్వాతో ఘనంగా సన్మానించారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ మద్దిమడుగు పుణ్య క్షేత్రం చాలా అభివ ృద్ధి చెందిందని మరికొద్ది రోజుల్లో మహాపుణ్య క్షేత్రం గా మారడం కాయమని ఇక్కడి వాతావరణం చాలా ఆహ్లాదకరంగా ఉంటుందని ఆయన అన్నారు.

# ఈనెల 19 నుంచి బతుకమ్మ చీరల పంపిణీ: సీఎం కేసీఆర్



హైదరాబాద్: ఈనెల 19 నుంచి బతుకమ్మ చీరలను పంపిణీ చేయనున్నట్లు సీఎం కేసీఆర్ తెలిపారు. బతుకమ్మ పండుగ సందర్భంగా పంచడానికి ప్రభుత్వం సిద్ధమైనప్పటికీ.. కాంగ్రెస్ పార్టీ చేసిన ఫిర్యాదు వల్ల ఆగిపోయిన విషయాన్ని సీఎం గుర్తు చేశారు. ప్రస్తుతం క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రిస్టియన్లకు పంచే దుస్తులతో పాటు బతుకమ్మ చీరలను కూడా పంపిణీ చేయాలన్నారు. ఇకపై ఎమ్మెల్యేల ద్వారానే కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ జరుగుతుందని సీఎం స్పష్టం చేశారు.

# పంట నష్టపోయిన రైతన్నల కంటి నీరు తుడిచే దెవ్వరు



మందమర్రి డిసెంబర్ 16 (ప్రజాపాలన) చెన్నూర్ నియోజకవర్గం అల్పపీడన ద్రోణి తో. అకాల వర్షం సంభవించడం వల్ల వరి మరియు వివిధ రకాల పంటలు పండించిన రైతులు వరి ధాన్యాలు తడిసిపోయి తీవ్రంగా నష్టపోయారు.అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం గానీ.కేంద్ర ప్రభుత్వం గానీ.రైతు సమితులు గాని. ఐకేపీ అధికారులు గాని. నష్టపోయిన రైతుల విషయంలో ఎలాంటి స్పందన లేకపోవడం చర్యలు తీసుకోక పోవడం చాలా బాధాకరంగా ఉందని తెలుగుదేశం పార్టీ చెన్నూర్ నియోజకవర్గం ఇన్చార్జి సంజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు రెక్కలు ముక్కలు చేసుకొని అప్పోసొప్పో చేసి సేద్యం చేసిన రైతులకు కంటితుడుపు చర్యలు చేయకపోగా.కనీసం మందలింపు కోసం కూడా ఒక ప్రకటన చేయలేదని ప్రభుత్వం అధికారులు త్వరితగతిన చర్యలు చేపట్టి ఇప్పటికైనా నష్టనివారణ తగ్గించడంలో ఐకెపి సెంటర్ల వద్ద గాని ఇతర కొనుగోలు కేంద్రాల వద్ద గాని రక్షణ చర్యలు వెంటనే చేపట్టాలని దాన్యం నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలనిడిమాండ్ చేశారు.

# అధికారులు స్పందించి మంచినీటి కొరత తీర్చాలి



డిసెంబర్ 16 /12/2018 మఠంపల్లి : మఠంపల్లి మండల కేంద్రం రాజీవ్ నగర్ కాలనీలో ఉన్నటువంటి మిషన్ భగీరథ ట్యాంకులకు నీరు రాక సుమారు 20 రోజులు దాటిందని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా ఎన్నికల కోడ్ అమల్లో ఉంది.మేము అందరం అదే పనిలో ఉన్నామంటూ సాకులు చెప్పారంటూ కాలనీ ప్రజలు తెలియజేశారు నీరు రాకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా అధికారులు త్వరగా స్పందించి మంచినీటి కొరత తగ్గించాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు .

# కొప్పుల ఈశ్వర్‌కి మంత్రి పదవి రావాలి

## కోటిలింగాల దేవస్థానం చైర్మన్ అర్చక సంఘం ఆశీర్వచనం



వెల్గటూర్, డిసెంబర్ 16, ( ప్రజాపాలన) :మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్ ను హైదరాబాదులోని మంత్రుల నివాసంలో ఎంపీపీ పొనుగోటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ధర్మపురి నియోజకవర్గం నుండి ఎన్నికైనా కొప్పుల ఈశ్వర్ ను ఆదివారం రోజున కోటిలింగాల దేవస్థానం చైర్మన్ పదిరె నారాయణరావు, ధూప దీప నైవేద్య అర్చక సంఘం సమన్వయకర్త జక్కాపురం నారాయణస్వామి, క ృష్ణ చైతన్య పదిరె కొప్పుల ఈశ్వర్ కు మంత్రి పదవి రావాలని ఆశీర్వచనం శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో బర్లప్రశాంత్ గౌడ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# మంచిర్యాల జిల్లాలో వణికిస్తున్న చలి "పులి "

**మూడు రోజులుగా వాతావరణంలో మార్పులు పెరిగిన చలి తీవ్రత**

మంచిర్యాల బ్యూరో, డిసెంబర్ 16 (ప్రజాపాలన) :చలి వనికిస్తుంది. వారం కిందటి వరకు మబ్బులు పట్టడంతో చలి ప్రభావం అంతగా కనిపించలేదు. మూడు రోజులుగా చలి తీవ్రత ఎక్కువైంది మూడు నాలుగు రోజుల నుంచి ఉష్ణోగ్రతలు తగ్గుతూ వస్తుండటంతో వాతావరణంలో భారీగా మార్పులు చోటు చేసుకున్నాయి. పెరిగిన చలితో పిల్లలు. వ ృద్ధులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. జనం ఇళ్ళు వదిలి బయటకు రావాలంటేనే జంకుతున్నారు. సాయంత్రం ఆరు గంటల వరకే ఇళ్లకు చేరుతున్నారు. విపరీతమైన చలితో ఉదయం వేళ వ్యాపారాలు చేసుకునే వారు. ఉద్యోగ రీత్యా రాకపోకలు సాగించే వారు పడరాని పాట్లు పడుతున్నారు. గ్రామాల్లో చలి మంటలు వేసుకుని కాస్త ఉపశమనం పొందుతుండగా. పట్టణాల్లోమాత్రం ఉన్ని దుస్తుల వాడకం పెరిగిందనే చెప్పవచ్చు మరో రెండు రోజులు చలి తీవ్రత ఇలాగే కొనసాగే అవకాశాలున్నాయి.

# ఓపెన్ తరగతులు ఆకస్మిక తనిఖీలు



మొగుళ్లపల్లి / ప్రజాపాలన : మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఓపెన్ పదవ తరగతి,ఇంటర్ క్లాస్ లను ఉమ్మడి వరంగల్ జిల్లా కో ఆర్డినేటర్ శంకర్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యలో చదువు మానేసిన వారికి ఈ తరగతులు ఎంతగానో ఉపయోగపడుతాయి అన్నారు. అలాగే చదువు కోవలనే ఆశ ఉండీ రెగ్యులర్ గా వెళ్లలేని వారు ఈ విధంగా చదువుకొని ఉన్నత విద్యావంతులు కావచ్చు అన్నారు.అదే విధంగా ఇంకా ఓపెన్ తరగతులలో చేరని వారికి ఈ నెల 29 వరకు చేరుటకు అనుమతి వచ్చిందన్నారు కావున ఆసక్తి గల వారు అడ్మిషన్లు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వెంకన్న, సిబ్బంది వేణు, శ్రీనివాస్, ఉమ తదితరులు ఉన్నారు.

# తెరాస ఎస్‌సి సెల్ ఆధ్వర్యంలో మొక్కులు తీర్చుకున్న కార్యకర్తలు



ఆత్మకూరు ఎం , ప్రజాపాలన న్యూస్:- మండల పరిధిలోని కప్రాయపల్లి గ్రామంలో ఆలేరు శాసనసభ సభ్యురాలిగా శ్రీమతి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గారు రెండవసారి భారీ మెజారిటీతో గెలిచినందున తెరాస ఎస్ సి సెల్ ఆధ్వర్యంలో కట్ట మైసమ్మ ఆలయంలో నాయకులు , కార్యకర్తలు మొక్కులు చెల్లించు కున్నారు. కేసీఆర్ మంత్రివర్గంలో క్యాబినెట్ మంత్రి పదవి రావాలని అమ్మవారిని మొక్కు కున్నారు. మొక్కులు చెల్లించు కున్న వారిలో తెరాస జిల్లా నాయకులు కాంబోజు భానుప్రకాశ్ , ఎస్ సి సెల్ నాయకులు కొంగరి మైసయ్య , కొంగరి నర్సింహా , కొంగరి యాదయ్య , కొంగరి సైదులు , బొట్ల అశోక్ , శ్రీనివాస్ , యాదగిరి తదితరులు ఉన్నారు.

ప్రజాపాలన

# జనాలను రూ.150 కోట్ల కుచ్చుటోపీ పెట్టిన సన్ పరివార్

## యండి రవిందర్ అరెస్టు



సంగారెడ్డి ప్రతినిధి (ప్రజాపాలన) సంగారెడ్డి, డిసెంబర్ 16: అధిక వడ్డీల ఆశచూపీ అమాయకుల నుంచి భారీ మొత్తంలో పెట్టుబడులను పొందిన సన్ పరివార్ సంస్థపై కేసు నమోదు చేసి సీఈవోను అరెస్టుతో పెట్టుబడిదారుల్లో ఆందోళన మొదలయింది. ఈజీ మనీ కోసం కొందరు పెట్టుబడి పెట్టే సంస్థ పూర్వ పరాలు తెలుసుకోకుండానే తమ డబ్బులను ఈలాంటి బోగస్ సంస్థలో పెట్టి నష్టపోయి గతంలో ఆత్మహత్యలు సైతం చేసుకున్న సంఘటనలు అక్కడక్కడ జరిగినవే...

గతంలో ఎన్ మార్ట్, సమ ృద్ధి జీవన్,అగ్రిగోల్డ్ గోల్డె ఫారెస్ట్ లాంటివి కాగా ఇటీవల కరక్కాయ పోడి పేరుతో జనాలకు కుచ్చుటోపీ పెట్టింది తెలిసిందే. ఇప్పటికే ఇలాంటి సంస్థలు చైన్ మార్కెట్లో తమ కార్యాకలాపాలు ప్రారంభించి కోట్ల రూపాయలు ప్రజలనుండి డిపాజిట్లు స్వీకరించి పత్తాలేకుండాపోయాయి.తాజాగా సన్ పరివార్.. కార్యాలయం సంగారెడ్డి కలెక్టరేట్ ముందే ఉండడంతో పాటు సంస్థ తరుపున స్వచ్ఛంద సేవ ముసుగులో జిల్లాలోని కొన్ని పాఠశాలల్లో విద్యార్థులకు దుస్తులు,బ్యాగులు, పుస్తకాలు ఉచితంగా అందించడంతో ఆయా గ్రామాల్లో సైతం సన్ పరివార్ సంస్థకు ఉచిత ప్రచారం బాగానే లభించింది.

# ఎన్నికల్లో నోటాకు మొగ్గు చూపిన యువత

అచ్చంపేట డిసెంబర్ 16( ప్రజపాలన) :తెలంగాణ రాష్ట్రంలో డిసెంబర్ 7న జరిగిన శాసనసభ ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలపై ఆయా నియోజకవర్గాలకు చేసిన సేవలకు ప్రతిఫలంగా నిరుద్యోగులు తమ నిరసనను నోట ఆప్షన్ కు వేసి మాకి ఎమ్మెల్యేలు వద్దు ఇక చేసిన సేవలు చాలని నిరుద్యోగులకి ఉద్యోగాలు రాక చాలీచాలని పనులతో చాలీచాలని వేతనాలతో బ్రతుకులీడుస్తున్న మేము అందుకు నిరసనగా నోట ఆప్షన్ మొగ్గు చూపడం జరిగింది ఇప్పుడున్న ఎమ్మెల్యేలు ఎవరూ కూడా అర్హులు కారని అందుకే నోట ఆప్షన్ కు ఓటు వేసి మా నిరసనను తెలియజేసినట్లు నిరుద్యోగులు వ్యక్తం చేశారు. అందువల్ల ఇక నుంచైనా కొత్తగా ఎన్నికైన శాసనసభ్యులు అసెంబ్లీలలో కొద్దిలో కొద్దిగానైనా నిరుద్యోగుల గురించి పట్టించుకొని ఉద్యోగాలు వచ్చే విధంగా నోటిఫికేషన్లను వేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు ఇలా చేయకపోతే మరోసారి ఎన్నికల్లో కూడా ఇదే విధంగా ఆప్షన్లకు ఓట్లు వేసి నిరసనను వ్యక్తం చేస్తామని నిరుద్యోగులు తెలిపారు.

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. అతిపెద్ద పార్టీగా టీఆర్ఎస్ విజయం వైపు దూసుకుపోతోంది. ఈ ఎన్నికల్లో జాతీయ పార్టీలు కూడా అత్యల్ప సీట్లకు పరిమితం అయ్యాయి. అయితే నోటా(నన్ ఆఫ్ ది ఎబోవ్)కి ఎన్ని ఓట్లు పోలయ్యాయన్న దానిపై విద్యావంతుల్లో ఆసక్తి నెలకొంది. ఇప్పుడున్న రాజకీయ నేతలు ప్రకటిస్తున్న ఉచిత పథకాలు, వాళ్ళు చేస్తున్న అవినీతి కార్యక్రమాలు, వారికి పాలనాపరమైన అవగాహన లేకపోవడం, పెరుగుతున్న నిరుద్యోగ సమ్యస.. అనేవి యువతలో వ్యతిరేకతను పెంచుతున్నాయి. ఈ నేపథ్యంలో నోటాకు పోలయ్యే ఓట్ల సంఖ్య పెరుగుతోంది. ఈ ఎన్నికల్లో కూడా నోటాకు కీలకంగా ఓట్లు పోలయ్యాయి. తెలంగాణలోని 119 నియోజకవర్గాల్లో.. అత్యధిక స్థానాల్లో నాటోకు వెయ్యికి పైగా ఓట్లు పోలయ్యాయి. వర్ధన్నపేట నియోజకవర్గంలో అత్యధికంగా 5864(సాయంత్రం 4 గంటల వరకు) ఓట్లు నోటాకు వచ్చాయి. అలాగే ఖమ్మం, ములుగు నియోజకవర్గాల్లో జాతీయపార్టీ బీజేపీ అభ్యర్థుల కంటే నోటాకే ఎక్కువ ఓట్లు రావడం విశేషం. ఎన్నికల సంఘం వెబ్‌సైట్ ప్రకారం సాయంత్రం 4 గంటల వరకు తెలంగాణలోని 119 నియోజకవర్గాల్లో నోటాకు పోలైన ఓట్లు ఇవీ.

అచ్చంపేట-1485
ఆదిలాబాద్-1110
ఆలేరు-1120
అలంపూర్-3399
అంబర్‌పేట్-1372
ఆందోల్-803
ఆర్మూర్-1657
ఆసీఫాబాద్-2602
అశ్వరావుపేట-588
బహుదూర్‌పుర-1210
బాల్కొండ-593
బాన్సువాడ-1549
బెల్లంపల్లి-1943
భద్రాచలం-2077
భువనగరి-1336
భూపాలపల్లి-1360
బోథ్-2275
బోధన్-1611
చాంద్రాయణగుట్ట-180
చార్మినార్-603
చెన్నూరు-1726
చేవెళ్ల-1223
చొప్పదండి-2220
దేవరకొండ-1695
దేవరకద్ర-2413
ధర్మపురి-2452
డోర్నకల్-1962

దుబ్బాక-879
గద్వాల్-1285
గజ్వేల్-1546
స్టేషన్‌ఘన్‌పూర్-462
గోషామహల్-643
హుస్నాబాద్-3519
హుజురాబాద్-2867
హుజుర్‌నగర్-615
ఇబ్రహీంపట్నం-630
జడ్చెర్ల-1034
జగిత్యాల-1710
జనగాం-2503
జూబ్లీహిల్స్-1090
జుక్కల్-1976
కల్వకుర్తి-885
కామారెడ్డి-1471
కరీంనగర్-897
కార్వాన్-663
ఖైరతాబాద్-1314(32 మంది అభ్యర్థుల్లో నోటాకు ఐదో స్థానం)
ఖమ్మం-3484(బీజేపీ కంటే ఎక్కువ)
ఖానాపూర్-2418
కోదాడ-456
కొడంగల్-1287
కొల్లాపూర్-1170
కోరుట్ల-2476
కొత్తగూడెం-1086
కూకట్‌పల్లి-1288
ఎల్బీనగర్-1121
మధిర-963
మహబూబాబాద్-3156
మహబూబ్‌నగర్-1275
మహేశ్వరం-1731
మక్తల్-2001
మలక్‌పేట్-498
వ ం ల ్ా క జి గి రి - 1 6 3 0
వ ా న కొ ా ం డ ా ర ్ ం - 2 5 6 1
మంచిర్యాల-620
మంథని-2083
మెదక్-2125
మేడ్చల్-3399
మిర్యాలగూడ-27
ముదోల్-2058
ములుగు-3248(బీజేపీ కంటే సగం ఎక్కువ)
మునుగోడు-3071
ముషీరాబాద్-1320
నాగార్జునసాగర్-1320
నాగర్‌కర్నూలు-906
నకిరేకల్-1314
నల్గొండ-1201
నాంపల్లి-470
నారయణ్‌ఖేడ్-416
నారాయణపేట్-1813
నర్సంపేట్-2436
నర్సాపూర్-1580
నిర్మల్-1367
నిజామాబాద్ రూరల్-910
నిజామాబాద్ అర్బన్-562
పాలేరు-1271
పాలకుర్తి-822
పరిగి-89
పరకాల-2064
పటాన్‌చెరు-1334
పెద్దపల్లి-1801
పినపాక-868
కుత్బుల్లాపూర్-2220
రాజేంద్రనగర్-1265
రామగుండం-1078
సనత్‌నగర్-1464
సంగారెడ్డి-1390
సత్తుపల్లి-1664
సికింద్రాబాద్-1571
సికింద్రాబాద్- కంటోన్మెంట్-1471
శేరిలింగంపల్లి-1504
షాద్‌నగర్-1909
సిద్దిపేట-2932
సిరిసిల్ల-2321
సిర్పూర్-1579
సూర్యాపేట-572
తాండూర్-787
తుంగతుర్తి-910
ఉప్పల్-2333
వేములవాడ-1729
వికారాబాద్-1511
వనపర్తి-2014
వరంగల్ తూర్పు-2612
వరంగల్ పశ్చిమం-3075
వర్ధన్నపేట-5864(నోటాకు ఐదో స్థానం)
వైరా-2331
యాకుత్‌పుర-773
ఇల్లందు-1910
ఎల్లారెడ్డి-2218
జహీరాబాద్-1714

# చిన్ని

## నేచురల్ కిట్టీ



ప్రపంచాన్ని మరిచి ఆరడుగుల పిల్లి హాయిగా నిదురోతుంది. మరో పిల్లి ప్రక ృతి అందాలను చూస్తూ ఆనందిస్తోంది. మరో రెండు మార్జాలాలు వాటి ముచ్చట్లలో మునిగిపోయాయి. ఆకలి వేసిందో, దప్పిక వేసిందో ఎవరూ చూడట్లేదని అనుకుందేమో.. కొలనులో తల దూర్చి దప్పిక తీర్చుకుంటోంది ఇంకో పిల్లి. చూడటానికి ఎంతో ముద్దుగా ఉన్న ఆ పిల్లులు ఓ కిట్టి ప్రేమికుడి మ్యాజిక్‌తో రూపొందినవి..

సహజంగా ఉన్న ఈ మార్జాల కళాక ృతులను చూస్తే ఎంతో అందంగా ఉంటాయి. వనంలో ప్రాణం పోసుకున్నట్లు కనిపిస్తున్న వీటి వెనక ఓ కథ ఉంది. అదేంటంటే.. ఇంగ్లాండ్‌లోని హెర్ట్‌ఫోర్డ్‌షైర్‌కు చెందిన రిచర్డ్ సాండర్స్ అనే కళాకారుడికి ఓ పెంపుడు పిల్లి ఉండేది. ఓసారి అది నిద్రిస్తున్న సమయంలో రిచర్డ్ దాన్ని ఫొటో తీశాడు. రిచర్డ్‌కు ఆ పిల్లి అంటే ఎంతో ఇష్టం. ఎక్కడికెళ్లినా దాన్ని వెంట తీసుకెళ్లేవాడు. ఎంతో అల్లారుముద్దుగా పెంచుకున్న ఆ పిల్లి పేరు టోలి. అది ఇటీవలే చనిపోయింది. ఆ తర్వాత రిచర్డ్ ఓ రోజు పార్క్‌లో కూర్చొని ఏదో ఆలోచిస్తున్నాడు. ఆ సమయంలో ఎదురుగా ఉన్న పచ్చని పొదను చూశాడు. అది చూడగానే అతడికి తన పెంపుడు పిల్లి టోలినే గుర్తొచ్చింది. అంతే ఆ పొదను కాస్తా నిద్రిస్తున్న తన పిల్లిగా మార్చేశాడు. తొలి నేచురల్ క్యాట్‌ను 2011లో రూపొందించాడు. ఇక అప్పటి నుంచి తనకు అదే ఆసక్తిగా మారింది. అలా ఆ పిల్లి రూపంతో ఎన్నో కళాఖండాలను స ృష్టించాడు. మరో పిల్లితో మాట్లాడుతున్నట్లు, నీరు తాగుతున్నట్లు, ఎవరికోసమో ఎదురు చూస్తున్నట్లు ఇలా ఒక్కటేమిటి గుబురుగా ఉన్న పొదలన్నింటినీ పచ్చని పిల్లుల్లా చేసేశాడు రిచర్డ్. తన ప్రియమైన పిల్లికి ఈ రకంగా నివాళి అర్పించాడు. ఇంతకు ఈ పిల్లులు ఎక్కడున్నాయా అని ఇంగ్లాండ్ మొత్తం గాలించినా కనిపించవు. ఎందుకంటే ఫొటోషాప్ సాంకేతికతో రిచర్డ్ స ృష్టించిన మాయ కిట్టీలే ఈ ప్రక ృతి పిల్లులు. రిచర్డ్ క్రియేటివిటీకి పచ్చని పిల్లులే నిదర్శనం. వీటిని చూడాలంటే ఇంటర్నెంట్‌లో టోపియరీ క్యాట్

the topiary cat)అని శోధిస్తే చాలు బోలెడు ఫొటోలు చూడొచ్చు.

### లైక్స్.. లైక్స్

'నేను చేసిన క్యాట్ కళాక ృతులను చూసి చాలామంది నన్ను సంప్రదించారు. తమ పెంపుడు పిల్లుల ఆక ృతిలో అలాంటి డిజైన్ చేయమని అడిగారు. కానీ చేయనని చెప్పాను. ఎందుకంటే నా టోలి మీద ప్రేమతో, తన జ్ఞాపకంగా వీటిని రూపొందిస్తున్నాను. నాకు అలాంటివి చేసి డబ్బు సంపాదించాలనే ఉద్దేశం లేదు' అంటూ తన పిల్లితో ఉన్న అనుబంధాన్ని చాటుకున్నాడు. ఈ ఫొటోలను రిచర్డ్ 'టోపియరీ క్యాట్' పేరుతో ఫేస్‌బుక్‌లో పెట్టాడు. ఊహించని విధంగా ఈ ఫొటోలకు లక్షల్లో లైక్‌లు వస్తున్నాయి. వేలాదిమంది ముచ్చటపడి వాటిని షేర్ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ ప్రక ృతి పిల్లి నెట్టింట్లో వైరల్‌గా మారింది.

# ఫలించేది ఆ విత్తనమే!



ఎంతో సాధారణమైన మాటలు, ఉపమానాల సాయంతో అత్యంత మర్మమైన అంశాలు బోధించడంలో యేసుప్రభువుది అందెవేసిన చేయి. ఒక రైతు విత్తనాలు చల్లుతూండగా చాలా విత్తనాలు మంచి నేలను పడ్డాయనీ, కొన్ని తోవ పక్కన, కొన్ని రాతినేలలో, మరి కొన్ని ముళ్లపొదల్లో పడ్డాయనీ, మంచి నేలను పడ్డ విత్తనాలు నూరంతలు ఫలించగా మిగతా విత్తనాలు వ్యర్థా అయిపోయాయని ప్రభువు ఒకసారి బోధించాడు. దేవుని మాటే విత్తనమనీ, అవి మంచి నేలను పడటమంటే, సుస్థిర మనసుతో వాటిని ఆచరించి సమాజ శ్రేయస్సుకోసం పాటుపడుతూ దేవుని రాజ్యాన్ని నిర్మించడమనీ ఆయన వివరించాడు. "వ్యర్థా అయిన విత్తనాలంటే, దేవుని మాటల్ని ముందు అంగీకరించినా, ప్రతిఘటన, శోధనలు, ప్రలోభాలు జీవితంలో ఎదురైనపుడు దేవుని కోసం నిబద్ధతతో నిలబడలేక పడిపోయేవారూ, అపవాది ప్రభావం నుంచి తప్పించుకోలేని వారూ!" అని కూడా ఆయన బోధించాడు.

యేసుప్రభువు నాలుగు రకాల నేలలుగా ప్రస్తావన చేసినా ప్రధానంగా 'ఫలించే వారు', 'ఫలించని వారు' అన్న రెండు తెగలుగా విభజించవచ్చు. పాలపొంగు లాంటి క్రైస్తవం వల్ల దేవునికీ, సమాజానికీ కూడా ప్రయోజనం లేదు. ఆరంభంలో అత్యుత్సాహం ప్రదర్శించి, ఆ తర్వాత నీరుగారిపోయే విశ్వాసుల వల్ల ప్రయోజనం లేకపోగా, దేవుని రాజ్యానికి వారివల్ల నష్టమే కలుగుతుంది. నిత్యత్వపు విలువలు, దృష్టి లేని, వేర్లు లోతుగా పాతుకుపోని క్రైస్తవాన్ని యేసు ప్రభువు ఇలా ప్రత్యేకంగా ప్రస్తావించాడు. 'హృదయంలో పడిన దేవుని మాటలు' అనే విత్తనం ప్రథమంగా హృదయాన్ని ప్రక్షాళనం చేసి, దాన్ని నూతన హృదయంగా మార్చి మారుమనసును ఇస్తుంది. దేవుని కోసం ఫలించే జీవితానికి అదే నాంది అవుతుంది. ఈ 'మార్పు' లేనపుడు, అది ఎంత గొప్పదైనా ఫలించని జీవితమే అవుతుంది.

ముళ్ల పొదల్లో పడిన విత్తనాలను ఆ ముళ్ల పొదలే అదిమి పట్టి, అణిచివేసి ఎదగకుండా చేస్తాయి. దేవుని వాక్యంలో స్నానం జరగని ఏ హృదయమైనా ఫలించడానికి అనర్హమవుతుంది. అసలు హృదయమంటేనే ముళ్ల పొదలతో నిండి ఇంకా సాగులోనికి రాని నేల. అలాంటి నేలలో దేవుని వాక్యమనే శక్తి కలిగిన, సృజనాత్మకమైన విత్తనం పడినపుడు ముళ్ల పొదల మూలాలన్నీ నాశనమవుతాయి. నూరింతలు, వెయ్యింతలుగా దేవునికోసం ఫలించే పంట పొలంగా అది రూపాంతరం చెందుతుంది. దేవుని సేవలో తరించి అత్యంత విలువైన, ఫలభరితమైన పరిచర్య వారసత్వాన్ని వదిలి వెళ్లిన విశ్వాస వీరులంతా ఆ కోవకు చెందిన వారే.

ధనార్జన, పేరు ప్రఖ్యాతల యావ వంటి తుచ్ఛమైన ప్రలోభాలకు అతీతంగా జీవించి, దేవుని రాజ్యాన్ని నిర్మించిన ఒకప్పటి మహా సేవా ఫలవృక్షాలైన విలియం కేరీ, సాధుసుందర్ సింగ్, మాసిలామణి, భక్తసింగ్, పి.ఎల్.పరంజ్యోతి వంటి నిరాడంబర సేవకుల త్యాగపూరిత సేవతో పరిఢవిల్లిన స్థలంలో ఇపుడు ఆత్మీయ విలువలు అడుగంటాయి. ప్రచారమే ప్రధానంగా పగటి వేషాలెక్కువైన ముళ్లపొదలదే రాజ్యమైంది. అయితే పరిస్థితి ఎంత నిరాశాజనకంగా ఉన్నా, ప్రతి యుగం, తరంలోనూ ఆత్మీయ దిశానిర్దేశనం చెయ్యడానికి దేవుడు తనకంటూ నిబద్ధత కలిగిన విశ్వాసులు, పరిచారకులను కొందరిని నిలబెట్టుకున్నాడు. దేవుని అసమానమైన పరిచర్య అందుకే ఇంకా కొనసాగుతోంది.

హతసాక్షులు కావడానికి సిద్ధమై, ఏది ఏమైనా దేవుని ప్రేమను భూదిగంతాలకు ప్రకటించి దేవుని రాజ్యాన్ని నిర్మించడం కోసం దేవునికి తమను తాము ప్రతిష్ఠ చేసుకున్న ఆదిమ అపొస్తులులతో రెండువేల ఏళ్ల క్రితం ఆరంభమైన 'క్రీస్తు బోధనల ఉద్యమం' చరిత్రలో ఎన్నో ఆటుపోట్లనెదుర్కొంది.

ఆయన బోధల్ని వక్రీకరించి రక్తపాతానికి, శ్రమ దోపిడీకి పాల్పడ్డ మధ్యయుగాల యూరోప్ చక్రవర్తుల దౌష్ట్యాన్ని కూడా భరించింది. అయితే ఇప్పటికీ క్రైస్తవం స్వచ్ఛమైన దేవుని ప్రేమను ప్రకటిస్తూ, నిరుపేదల పక్షంగా నిలబడే ఒక బలమైన శక్తిగా తన ప్రత్యేకతను నిలుపుకొంది. మంచినేలలో పడి ఫలించిన వాక్యపు విత్తనం ద్వారా నిలబడిన క్రైస్తవమెప్పుడూ దీనులు, నిర్భాగ్యుల పక్షపాతాన్ని కలిగి ఉంటుంది. వాళ్ల వాణి, ఆర్తనాదాలు లోకానికి వినపడేలా చేస్తుంది. ధనికులు, వాళ్ల నోట్ల కట్టల్లో బందీ అయిన కృత్రిమమైన క్రైస్తవం బలంలేనిది, భవిష్యత్తు లేనిది, చివరికి దేవుని త్రాసులో తేలిపోయే విలువలేనిది.

# జలలింగం.. జంబుకేశ్వరం



శంకరుడు జలలింగం రూపంలో ఆవిర్భవించిన క్షేత్రం జంబుకేశ్వరం. తమిళనాడులోని తిరుచ్చి జిల్లాలో తిరువనైకావల్‌లోని ఆలయం పంచభూతాల్లో ఒకటైన జలానికి నిదర్శనంగా ఉంది. స్వామి ఇక్కడ స్వయంభువుగా వెలిశారు. పార్వతీ మాత అఖిలాండేశ్వరిగా జన్మించిన మహాపుణ్యక్షేత్రమిది. ఒక వైపు కావేరి నది, మరో వైపు కొలరున్ నదుల మధ్య ఏర్పడిన ద్వీపంలో జంబుకేశ్వరం ఉంది. తొలి చోళ రాజుల్లో ఒకరైన కొచెంగ చోళుడు నిర్మించినట్టు సంగం గ్రంథాల ద్వారా తెలుస్తోంది. శివభక్తులు నయనార్లు తమ గ్రంథాల్లో జంబుకేశ్వరుడిని స్తుతించారు.

స్థలపురాణం

మహాదేవుని ఆజ్ఞ మేరకు అమ్మవారు ఇక్కడ అఖిలాండేశ్వరిగా జన్మించారు. నిత్యం శివుని ఆరాధనతో తరించేది. కావేరి నదిలోని జలంతో లింగాన్ని తయారుచేసి పూజలు చేయడంతో పరమేశ్వరుడు ప్రత్యక్షమయ్యాడు. సాక్షాత్తు అమ్మవారు పూజించిన లింగం కావడంతో పరమ పవిత్ర ప్రదేశంగా ఖ్యాతి చెందింది. అందుకనే అప్పుస్థలగా కూడా పిలుస్తారు. దీనికి సంబంధించి మరో కథ కూడా ప్రాచుర్యంలో ఉంది. జంబు అనే మునీశ్వరుడు కఠోరంగా పరమేశ్వరుని దర్శనం కోసం తపస్సు చేశాడు. స్వామి ప్రత్యక్షమై అతనికి కొన్ని పండ్లను కానుకగా ఇచ్చాడు. భగవంతుడు స్వయంగా ఇచ్చిన పండ్లు కావడంతో వాటి గింజలను బయటకు పడేయలేక మింగేస్తాడు. అనంతరం ఆ గింజల నుంచి వేర్లు శిరస్సు ద్వారా బయటకు రావడంతో ముని శివసాయుజ్యం పొందినట్టు తెలుస్తోంది. అందుకనే స్వామి జంబుకేశ్వరుడిగా పూజలు అందుకుంటున్నారు.

మరో కథనం ప్రకారం.. సాలెపురుగు, ఏనుగు శివలింగాన్ని భక్తితో పూజించి శివసాయుజ్యం పొందినట్టు తెలుస్తోంది. ఈ కథనం శ్రీకాళహస్తి క్షేత్రంతో పోలివుండటం విశేషం. శివకవి తిరునవక్కురసర్ తన రచనల్లో స్వామి వారి మహిమలను వర్ణించాడు. స్వామిని ప్రార్థిస్తే చింత లేని జీవితం ప్రసాదిస్తాడని భక్తుల నమ్మకం. ఇక్కడ స్వామిని జగన్మాత అఖిలాండేశ్వరి ప్రతిరోజూ మధ్యాహ్నం ప్రార్థిస్తుందని భక్తకోటి ప్రగాఢ విశ్వాసం.

అద్భుత శిల్పకళ..

ఆలయంలోని అద్భుతమైన శిల్పకళ చూపరులను ముగ్ధులను చేస్తుంది. మొత్తం ఐదు ప్రాకారాలు కలిగిన ఆలయం బాగా విశాలంగా ఉంటుంది. వెయ్యి స్తంభాల మండపంలో పలు స్తంభాలపై చెక్కిన శిల్పాలు అలనాటి శిల్పుల నైపుణ్యానికి తార్కాణంగా నిలుస్తాయి.

ఎలా చేరుకోవాలంటే…

తిరుచ్చి సమీపంలో తిరువనైకావల్ ఉంది. దేశంలోని అన్ని ప్రాంతాలతో రవాణా సౌకర్యాలు కలిగి ఉంది.

- రోడ్డు మార్గం: తమిళనాడు రాజధాని చెన్నై నుంచి 320 కి.మీ. దూరంలో ఈ క్షేత్రం ఉంది. చెన్నై-కన్యాకుమారి జాతీయ రహదారి మీదుగా తిరువనైకావల్ చేరుకోవచ్చు. తిరుచ్చి నుంచి కూడా చేరుకోవచ్చు. ఇక్కడి నుంచి తిరువనైకావల్ 8 కి.మీ. దూరం మాత్రమే.
- తిరుచ్చి రైల్వేస్టేషన్‌లో దిగి ఇతర వాహనాల ద్వారా చేరుకునే సదుపాయమూ ఉంది.
- తిరుచ్చి విమానాశ్రయంలో దిగి ట్యాక్సీల ద్వారా ఆలయానికి చేరుకోవచ్చు. విమానాశ్రయం నుంచి ఆలయం 15 కి.మీ దూరంలో ఉంది.
- శ్రీరంగం సమీపంలో ఈ ఆలయం ఉంది. శ్రీరంగం వెళ్లే యాత్రికులు జంబుకేశ్వరుడిని కూడా దర్శించుకునే సౌకర్యం ఉంది.

# ఇన్‌క్విలాబ్... కొత్త విప్లవం!

ఆరో తరగతి చదువుతున్న సాయిప్రియకి తమ్ముడుపుట్టాడు. వాడి ఏడుపువల్ల.. కూలీనాలీ చేసుకునే ఆమె తల్లికి రాత్రంతా నిద్ర కరవయ్యేది. అందుకే.. తన తమ్ముడి కోసం రాత్రంతా దానికదే ఊగే ఊయలని డిజైన్ చేసిందా పాప! అరవింద్ వాళ్ల మావయ్య అడవిలో బీట్ కానిస్టేబుల్. రాత్రుళ్లు కాపలా పనుల్లో ఉన్నప్పుడు పురుగూపుట్రా కుట్టకుండా ఆయన కోసం అడుగువేయగానే లైట్లు వెలిగే బూట్లు సృష్టించాడు! ఈ ఇద్దరే కాదు ఇలాంటివాళ్లు వందల మంది నిరుపేద చిన్నారులని ఆవిష్కర్తలుగా మార్చారు ఆ ముగ్గురూ!సంపన్న కుటుంబం, చదువుల్లో మంచి ర్యాంకులు, ఐదంకెల జీతమిచ్చే కొలువులు, ఒక్కసారిగా అవన్నీ కాదనుకుని సమాజసేవకోసం అసలైన శ్రీమంతులు కావడం.. ఇలాంటి జీవితాలు సినిమాలకే పరిమితం కాదని నిరూపిస్తున్నారు ఈశ్వర్, సాహిత్య, వివేక్‌లు. ఈశ్వర్‌ది చిత్తూరు జిల్లా. ఇంజినీరింగ్ తర్వాత ఐబీఎం సంస్థలో ఉద్యోగం వచ్చింది. ఏడాది గడవకుండానే సమాజ సేవపై దృష్టిమళ్లింది. వారాంతాల్లో చుట్టుపక్కలున్న బడులకి వెళ్లి పాఠాలు చెబుతుండేవాడు. ఒకస్థాయిలో సేవే తన జీవితమనుకున్నాడు.. ఇంట్లోవాళ్లు వద్దంటున్నా వినకుండా ఉద్యోగానికి రాజీనామా చేశాడు.



సాహిత్యది హైదరాబాదే. వ్యాపారుల కుటుంబం. బిట్స్-గోవాలో కంప్యూటర్ సైన్స్‌లో బీటెక్ చదివిన ఆమె అమెజాన్‌లో ఉద్యోగం చేసేది. వాళ్లక్క కూతురు ఓ ఇంటర్నేషనల్ స్కూల్‌లో చదివేది. ఆ పాపకి అందే నాణ్యమైన విద్యా, తన ముద్దుముద్దు మాటల్లో తొణికిసలాడే తెలివిని చూస్తూ మురిసిపోయేది సాహిత్య. అదే సమయంలో ఆమె దృష్టి తమ ఇంటి పనిమనిషివాళ్ల పాపపై పడింది. ఈ పాపదీ అదే తరగతే కానీ.. చదివేది సర్కారు బడిలో. 'అక్కడికీ ఇక్కడికీ చదువుల్లో అంత తేడా ఎందుకుందీ?' ఈ ప్రశ్న మనకి సామాన్యంగా అనిపిస్తోంది కానీ సాహిత్యని అది నిలవనీయలేదు. ఎంతగా అంటే.. అమెజాన్ ఉద్యోగానికి రాజీనామా చేసేటంతగా. ఉద్యోగం నుంచి బయటికొచ్చాక వివిధ రాష్ట్రాలకి వెళ్లి ప్రాథమిక చదువులని పరిశీలించడం మొదలుపెట్టింది.

హైదరాబాద్‌కి చెందిన వివేక్‌దీ దాదాపు ఇదే నేపథ్యం. ఫ్యాక్ట్‌సెట్స్ అనే సంస్థలో ఐటీ ఉద్యోగం చేసేవాడు. జీతం బాగానే ఉన్నా ఏదో అసంతృప్తి. తానొక్కడూ బాగుంటే చాలదు, చుట్టూ ఉన్న సమాజంలో సమస్యలతో సతమతమవుతున్న వాళ్ళ కోసం ఏదైనా చేయాలన్న తపన. దాంతో రాజీనామా చేసేశాడు. ఈ ముగ్గుర్నీ కలిపింది 'టీచ్ ఫర్ ఇండియా' స్వచ్ఛంద సేవాసంస్థ.

ఒక్కపైసా తీసుకోవడం లేదు..

ఆ సంస్థ అందించే ఫెలోషిప్ కోసం వేర్వేరుగా దరఖాస్తు చేసుకున్నారు ముగ్గురూ. ఈ ఫెలోషిప్ కింద రెండేళ్లపాటు నిరుపేద చిన్నారులు చదివే బడుల్లో బోధించాలి. ముగ్గురూ హైదరాబాద్‌లోని వేర్వేరు ప్రాంతాల్లో ఉన్న బడిలో 2014 నుంచి రెండేళ్లపాటు చదువులు చెప్పారు. ఓ కార్యక్రమంలో కలుసుకుని ఆలోచనలు పంచుకుని.. ఫెలోషిప్ తర్వాత కూడా నిరుపేద విద్యార్థుల కోసం తమ సేవలు కొనసాగించాలనుకున్నారు. అలా 'ఇన్‌క్వి-లాబ్'



సంస్థని 2016లో స్థాపించారు. బడిలో చెప్పే పాఠాలు కాకుండా.. పిల్లల్లో వివిధ రకాల నైపుణ్యాలు పెంపొందించే మాస్టర్‌మైండ్స్, యూసీ మాస్ అబాకస్ వంటి సంస్థలు ఇప్పుడు ప్రతిచోటా ఉన్నాయి. ఇన్‌క్వి-లాబ్ కూడా అలాంటిదే కానీ ఇది లాభాపేక్ష లేకుండా నిరుపేద చిన్నారుల కోసమే పనిచేస్తుంది. ఆఫీసు అద్దెలూ, వివిధ సైన్స్ పరికరాల కొనుగోలు కోసం అవసరమయ్యే సొమ్మును దాతలూ, క్రౌడ్‌ఫండింగ్ సంస్థల ద్వారా అందుకుంటున్నారు. అవి తప్ప పిల్లలూ, వాళ్ల తల్లిదండ్రుల నుంచి ఒక్కపైసా కూడా తీసుకోవడం లేదు. అలా ఇప్పటిదాకా 1300 పిల్లల చేత.. 350 కొత్త ఆవిష్కరణలు(ప్రోటో-టైప్) చేయించారు! ఒట్టి ప్రొటోటైప్ ఉంటే ప్రయోజనమేంటీ.. అందుకే వీటిని పూర్తిస్థాయి వస్తువులుగా తీర్చిదిద్దాలని ఇంజినీరింగ్ కాలేజీలకి తీసుకెళుతున్నారు. జనసామాన్యం నుంచి ఇలాంటి వస్తువులని తయారుచేయిస్తున్న 'పల్లెస ృజన' సంస్థతో కలిసి పనిచేస్తున్నారు.ఆ స్ఫూర్తేమిటో చెప్పారు..

అంకుర సంస్థలు తమ ఆలోచనలని పెట్టుబడిదారులకి వివరించే పిచ్ సెషన్‌ల గురించి వినే ఉంటారు! అలాంటి ఓ సెషన్‌ని ఇటీవలే సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థుల కోసం ఇటీవల నిర్వహించింది ఇన్‌క్వి-లాబ్ సంస్థ! పల్లెస ృజన వ్యవస్థాపకుడు బ్రిగేడియర్ గణేశ్, రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ సర్కిల్ ఆఫ్ హైదరాబాద్(రిచ్) డైరెక్టర్ జనరల్ అజిత్ రంగనేకర్ ప్యానలిస్టులుగా వ్యవహరించారు. తాము తయారుచేసిన వస్తువుల గురించి ఒక్క నిమిషంలోనే వివరించాలని నియమం పెట్టినా సరే.. విద్యార్థులు అద్భుతంగా రాణించారు. అడవి కాపలా సిబ్బందికి ఉపయోగపడే బూట్ల నుంచి సౌరశక్తితో నడిచే విత్తనం నాటే యంత్రాలదాకా పదిహేను ఆవిష్కరణలని ప్యానెల్ ముందుంచారు. ఇన్‌క్వి-లాబ్ సంస్థ తమలో నింపిన స్ఫూర్తేమిటో చెప్పకనే చెప్పారు!



# పరమేశ్వరుని సృష్టి..





యావత్ విశ్వంలో సాక్షాత్తూ పరమేశ్వరుని స ృష్టిగా వారణాసిని పేర్కొంటారు. ఆ లయకారకుడ్కెన శివుడే ఈ నగరాన్ని నెలకొల్పినట్టు పురాణాలు వెల్లడిస్తున్నాయి. ఎన్నో వేల సంవత్సరాల నుంచి కాశీ క్షేత్రంలో జనజీవితం విరాజిల్లుతోంది. పగలు, రాత్రి అని తేడా లేదు నిత్యం వేలాదిమంది యాత్రికులతో సందడిగా వుంటుందీ ఈ దివ్యక్షేత్రం. ద్వాదాశ జ్యోతిర్లింగాల్లో ఒకట్కెన విశ్వనాథక్షేత్రంగా, విశాలాక్షి వెలసిన పవిత్రభూమిగా, అన్నపూర్ణ నేలగా ఈ క్షేత్రం పేరుపొందింది. కాశీ అంటే పవిత్రక్షేత్రం. ఆ క్షేత్ర ప్రాశస్త్యాన్ని వర్ణించేందుకు మాటలు చాలవు. వేల ఆలయాలు, గంగా హారతి కార్యక్రమం, నిత్య పూజలు, భజనలు, అర్చనలు, భక్తుల రాకపోకలతో ఎప్పుడూ ఆధ్యాత్మికంగా గుబాళిస్తువుంటుంది. అందుకనే కాశీయాత్ర గురించి మన పూర్వీకులు కథలు కథలుగా చెబుతుంటారు. కాశీమజిలీ కథలు కూడా ఈ యాత్రావిశేషాలను వెల్లడిస్తూ రాసినవే. 'కాశ్యాన్తు మరణాన్ ముక్తి' కాశీలో కన్నుమూస్తే మోక్షం లభిస్తుందని పురాణాలు చెబుతున్నాయి.

కాశీ విశ్వనాథుడు

ద్వాదశ జ్యోతిర్లింగాల్లో విశిష్టమైనదిగా కాశీ విశ్వనాథుడిని పేర్కొంటారు. పవిత్ర గంగానదీ తీరాన వున్న ఈ మందిరంలో స్వామిని దర్శనం చేసుకుంటే ఎంతో పుణ్యం లభిస్తుందని పెద్దలు చెబుతారు. ఎన్నో వేల సంవత్సరాల నుంచి ఆలయం పలు దండయాత్రల్లో శిథిలమయింది. 18వ శతాబ్దంలో మహారాణి అహల్యాభాయి హెూల్కార్ ఆలయాన్ని పునరుద్ధరించారు. రుగ్వేదం, రామాయణం, మహాభారతం, స్కందపురాణంలోని కాశీఖండంలో ఈ ఆలయం గురించిన వివరాలున్నాయి. గంగా నదిలో స్నానం చేసి స్వామివారిని దర్శించుకుంటే మంచిది. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో కాశీ విశ్వనాథుని మందిర నమూనాలో దేవాలయాన్ని నిర్మించారు. ఈ ఆలయాన్ని కూడా వీక్షించాలి.

కాశీ విశాలాక్షి

ఆ జగన్మాత కాశీలో విశాలాక్షిగా వెలిసారు. సతీదేవి చెవిపోగు పడిన ప్రదేశంలోనే ఏర్పడిన అమ్మవారి క్షేత్రమిది. జ్యోతిర్లింగంతో పాటు శక్తిపీఠం కావడంతో అందరికి ఈ క్షేత్రం ఆరాధ్యనిలయం. ఆ ఆదిదంపతులు స్వయంగా వెలసిన అరుదైన క్షేత్రాల్లో ఇది ఒకటి.

అన్నపూర్ణ ఆలయం

సకల ప్రాణకోటికి చోదకశక్తి ఆహారం. ఆహారాన్ని ఆ లోకమాతేఅందిస్తుంది కనుకే అన్నపూర్ణ మాతగా పిలుస్తారు. ఆమె కరుణా, కటాక్షాలు లేకపోతే విశ్వంలో ఆహారానికి కొరత ఏర్పడుతుంది. మానవాళి ఆకలి బాధలు తీర్చేందుకే ఆదిశక్తే అన్నపూర్ణ మాతగా కాశీక్షేత్రంలో వెలిశారు. రామ భక్త హనుమాన్ ఆలయం సంకట్‌మోచన్ మందిరాన్ని కూడా వీక్షించాలి.

ఆదిశంకరుని రచనలు...

అద్వైత సిద్ధాంతకర్త ఆదిశంకరులకు ఈ నగరంతో మంచి అనుబంధముంది. ఆయన ఇక్కడే బ్రహ్మసూత్రాలు, భజగోవిందం ... తదితర గ్రంథాలు రచించారు. రామక ృష్ణపరమహంస, కబీర్, తులసీదాస్, రవిదాస్...ఈ క్షేత్ర ప్రాశస్త్యాన్ని తమ ప్రసంగాల్లో, రచనల్లో విశేషంగా ప్రస్తావించారు.

అంతిమ సంస్కారాలకు నిలయం..

కాశీలో కన్నుమూస్తే శివసాయుజ్యం పొందుతారని ఆర్యోక్తి. దీంతో వయోధికులు అనేకమంది కాశీలోనే తమ అంత్యజీవితాన్ని గడపాలని వస్తుంటారు. గంగాతీరంలో 80కు పైగా ఘాట్లు వున్నాయి. వీటిలో దశాశ్వమేధ్‌ఘాట్, మణికర్ణిక ఘాట్, హరిశ్చంద్ర ఘాట్... ముఖ్యమైనవి. దశాశ్వమేధ్‌ఘాట్‌లో బ్రహ్మదేవుడు పది అశ్వమేధయాగాలను నిర్వహించినట్టు పురాణగ్రంథాలు వెల్లడిస్తున్నాయి. ఈ ఘాట్‌లోనే గంగాహారతి కార్యక్రమం నిర్వహిస్తారు. మణికర్ణికఘాట్‌ను మహావిష్ణువే నిర్మించినట్టు పురాణాలు తెలుపుతున్నాయి. ఈ ఘాట్‌ను నిర్మిస్తుండగా విష్ణువు కుండలం ఇందులో పడిపోయింది. అందుకు అంత పవిత్రమైన ప్రదేశంగా భాసిల్లుతోంది. ఇక్కడ చనిపోయిన వారి చెవిలో మహేశ్వరుడు తారక మంత్రాన్ని చెబుతుంటాడని భక్తుల ప్రగాఢ విశ్వాసం. హరిశ్చంద్రఘాట్‌లో హరిశ్చంద్రుడే కాటికాపరిగా బాధ్యతలు నిర్వహించడంతో ఆయన పేరు మీద ఘాట్‌కు పేరు వచ్చింది.

అన్ని మతాలకు పవిత్రభూమి..

కాశీ కేవలం హిందువులకే కాదు బౌద్ధం, జైన మతాలకు పవిత్రభూమి. బౌద్ధులకు పవిత్రమైన స్థలాల్లో ఇది కూడా ఒకటి. జైన మత 23 తీర్థంకరుడ్కెన పార్శ్వనాథుడు ఇక్కడే జన్మించడంతో జైనులకు పవిత్రక్షేత్రమైంది. కాశీ సమీపంలోని సారనాథ్‌లో బుద్ధుడు తొలి ప్రసంగం చేశారు. మన జాతీయ చిహ్నమైన మూడు సింహాల స్థూపం ఇక్కడ తవ్వకాల్లో బయటపడింది.

ఎలా చేరుకోవచ్చు

– దేశంలోని అన్ని నగరాలతో ఈ నగరానికి రోడ్డు, రైలు మార్గాలున్నాయి.

–వారణాసి సమీపంలోని మొగల్‌సరాయ్ పెద్ద జంక్షన్. నిత్యం అనేక రైళ్లు ఈ రైల్వేస్టేషన్ ద్వారా వెళుతుంటాయి.

– వారణాసి విమానాశ్రయాన్ని అన్ని నగరాలతో విమాన సర్వీసులతో అనుసంధానించారు.





## దిర్శించర్లలో ఉచిత గుండె వైద్య శిబిరం




నేరేడుచర్ల ప్రజా పాలన న్యూస్.మండలంలోని దిర్శించర్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం నాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిన్నవెంకట్ రెడ్డి, ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ చంద్ర శేఖర్, కలిసి తో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ప్రారంభించారు . ఈ శిబిరంలో అపోలో ఆస్పత్రి ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ రాపోలు కరుణాకర్ రోగులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రాపోల్ నరసయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధు, అపోలో ఆస్పత్రి పీఆర్ఓ లక్ష్మణ చారి, మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లా బాలబాలికల బాల్ బ్యాడ్మింటన్ ఎంపికలు



ప్రజాపాలన న్యూస్, కల్లూరు :: స్థానిక ప్రభుత్వ పాఠశాలలోని గ్రీన్ ఫీల్డ్‌గ్రౌండ్‌నందు ఉమ్మడి ఖమ్మం జిల్లా అండర్ 17 బాలబాలికల బాల్ బ్యాడ్మింటన్, టెన్నీకాయిల్ జిల్లా ఎంపికలు జిల్లా పాఠశాలల క్రీడల సమాఖ్య కార్యదర్శి పివివి. సత్యనారాయణరెడ్డి సమక్షంలో స్థానిక పాఠశాలల పిఇటి వీరరాఘవయ్య, రాధాకృష్ణ, గోపాల్‌రావు, వివిధ పాఠశాలల పిఇటిల సారథ్యంలో ఆదివారం జరిగాయి. కమిటి సభ్యులుగా ఏన్కూరు పిఇటి రామకృష్ణ, సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ కోచ్ లింగయ్య, దయాకర్‌లు వ్యవహరించారు. ఎంపిక అయిన జట్లు ఈ నెల 22, 23, 24 తేదీల్లో ఇదే ప్రాంగణంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే టెన్నికాయిట్ జట్లు ఈ నెలలో నల్గొండలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటాయని కార్యదర్శి సత్యనారాయణరెడ్డి తెలిపారు.

## అంబులెన్స్‌లో ప్రసవం



ప్రజాపాలన న్యూస్, కల్లూరు :: మండల పరిధిలోని తాళ్ళూరి వెంకటాపురం గ్రామానికి చెందిన కట్టా మానసకు ఆదివారం అంబులెన్స్‌లో ప్రసవం అయింది. ఆ గ్రామం నుండి అంబులెన్స్‌లో తీసుకువస్తుండగా పోచారం ఊరు బయటకు రాగానే ప్రసవం అయినట్లు సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇఎంటి టి. రామారావు, డ్రైవర్ ఎస్. సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పైళ్ల శేఖర్ రెడ్డిని ఆశీర్వదించిన మత్స్యాద్రి అర్చకులు



వలిగొండ ప్రజా పాలన:-మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మి నరసింహా స్వామి దేవస్థానము పైళ్ల శేఖర్ రెడ్డి భువనగిరి ఎమ్మెల్యేగా రెండవ సారి గెలిచిన సందర్భంగా ఆలయము నుండి శాలువా ప్రసాదంతో పైళ్ళ శేఖర్ రెడ్డి దంపతులను అర్చకులు ఆశర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కేశిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి కార్యనిర్వహణాధికారి గుత్తా మనోహర్ రెడ్డి ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

## అశోక్ లేలాండ్ ఆధునిక యంత్రలా ప్రదర్శన సంగారెడ్డి




సంగారెడ్డి ప్రతినిధి:- (ప్రజాపాలన): తెలంగాణ ఆటోమేటివ్ మాన్యు ప్యాక్చేర్ ప్రవేటు లిమిటెడ్ సంస్థ వినియోగదరుల కోసం .కొత్త1 వహాలను ప్రవేశ పెట్టిందని ఆ సంస్థ డైరెక్టర్ రాజీవ్ సంఘవ్వి అన్నారు. ఆదివారం పోతిరెడ్డి పల్లి ఎంబిఆర్ పంక్షన్ హాలో ఆటో ఎక్స్ పో ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనలో 16 టైర్ల 4123 మోడల్ ఉంచారు. 47.50 టన్నుల సామర్థ్యం తో లోడును తీసుకెళుతుందని తెలిపారు. భారి ఉత్పాత్తూ లను సునాయాసంగా తీసుకెళ్లు తుందని అన్నారు. వినియోగదారుల ఈ వహనాలను ఉపయోగించుకొని లాభాలను గడించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ పార్కును సందర్శించిన ఎమ్మెల్యే జగ్గారెడ్డి

### నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి



సంగారెడ్డి ప్రతినిధి: (ప్రజాపాలన) నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎన్నికైన జగ్గారెడ్డి ఎమ్మెల్యేగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారి పట్టణంలోని రాజీవ్ పార్క్ ను సందర్శించారు సంగారెడ్డి పట్టణం లో ఏకైక మెంట్ పార్క్ గత పాలకుల హయాంలో శిథిలావస్థకు చేరిందని త్వరలోనే పార్కును పునరుద్ధరించి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు సంగారెడ్డిలో అవసరమైన పనులు చేపట్టే అభివృద్ధి పదంలో తీసుకెళ్లడానికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు నిర్మల జయప్రకాశ్ రెడ్డి, కౌన్సిలర్ సాబిర్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ తో అనంత కిషన్, యూత్ నాయకులు మహేష్ కిరణ్ సంతోష్ సతీష్ తివారీ తదితరులు పాల్గొన్నారు

## టీఆర్ఎస్ గెలిచింది ఈవీఎంల ట్యాంపరింగ్ తోనే.. ప్రజాబలంతో కాదు: కాంగ్రెస్ నేత దామోదర్ రెడ్డి



అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన టీఆర్ఎస్ పై కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి దామోదర్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఈవీఎంలను ట్యాపరింగ్ చ్టేసి టీఆర్ఎస్ గెలుపొందిందని... ప్రజాబలంతో గెలుపొందలేదని ఆయన అన్నారు. సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ, ప్రజాకూటమి గెలుపు ఖాయమనే విషయం అన్ని సర్వేలలో తేలిందని... అయినా, టీఆర్ఎస్ కు 100 సీట్లు వస్తాయని కేసీఆర్ ఎలా చెప్పగలిగారని ఆయన ప్రశ్నించారు. ప్రజాకూటమి ఓటమి పలు అనుమానాలకు తావిస్తోందని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో 20 నుంచి 30 వేల వరకు ఓట్ల ట్యాంపరింగ్ జరిగిందని ఆరోపించారు.

తన రాజకీయ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను చవిచూశానని... ఈ ఓటమితో అధైర్యపడేది లేదని దామోదర్ రెడ్డి అన్నారు. రాబోయే పంచాయతీ, మున్సిపాలిటీ, పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. తాము అసెంబ్లీకి వెళ్లలేనప్పటికీ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామని చెప్పారు. ఓటమి నుంచి గుణపాఠం నేర్చుకుని ముందుకెళతామని తెలిపారు.

## పదవి కావాలంటే తెల్లారేసరికి తెచ్చుకుంటా..: జానారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు



రాజకీయాలు అన్నాక గెలుపోటములు సహజమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కె.జానారెడ్డి వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో ఓటమిపై కార్యకర్తలు ఎవరూ ఆందోళన చెందవద్దనీ, ఆపద వస్తే ఆదుకోవడానికి సిద్ధంగా ఉన్నామని ధైర్యం చెప్పారు. తెలంగాణ ప్రజలు ఈసారి కేసీఆర్ మాయలో పడిపోయి టీఆర్ఎస్ కు ఓట్లు వేశారని అభిప్రాయపడ్డారు. ఈ ఎన్నికల్లో టీఆర్ఎస్ నేతలు భారీగా నగదును ఖర్చు పెట్టారని ఆరోపించారు. నల్లగొండ జిల్లా నిడమనూరులో నిర్వహించిన కాంగ్రెస్ సమీక్షా సమావేశంలో జానా పాల్గొన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం కాంగ్రెస్ కార్యకర్తలు అద్భుతంగా పనిచేశారని జానారెడ్డి కితాబిచ్చారు. ప్రజలే తన ఆస్తిపాస్తులని, ఓట్లు కొనేందుకు తన వద్ద డబ్బులు లేవని అన్నారు. రాజకీయాల్లో విలువలు ముఖ్యమనీ, పదవుల కోసం దిగజారలేనని వ్యాఖ్యానించారు. కావాలని కోరుకుంటే తెల్లారేసరికి పదవి తెచ్చుకునే సత్తా తనకు ఉందని తెలిపారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఖర్చుల కోసం కొందరి దగ్గర అప్పులు చేయాల్సి వచ్చిందని వ్యాఖ్యానించారు. కేసీఆర్ హయాంలో తెలంగాణ రూ.2.70 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి జారిపోయిందని విమర్శించారు. ప్రజామోదం మేరకు పాలన సాగించకుంటే టీఆర్ఎస్ కు ప్రజలే బుద్ధి చెబుతారని జానారెడ్డి పేర్కొన్నారు. కోటి ఎకరాలకు సాగునీరు ఇస్తామన్న టీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటివరకూ ఒక్క ఎకరాకు కూడా నీరివ్వలేకపోయిందని విమర్శించారు. ఈసారి నాగార్జునసాగర్ నియోజకవర్గం నుంచి పోటీచేసిన జానారెడ్డి ఓటమి పాలైన సంగతి తెలిసిందే.

## 'పరకాల జిల్లా కేంద్రం కోసం కృషి'

పరకాల(వరంగల్ రూరల్): జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పరకాలను విలీనం చేస్తూ జిల్లాకేంద్రంగా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా గెలుపొంది. మొట్టమొదటిసారిగా పరకాలకు వచ్చిన ఆయన కు పరకాల వ్యాపారస్తులు పెద్ద ఎత్తున స్వా గతం పలికి శాలువాతో సన్మానించి పుష్పగు చ్ఛం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ములుగు జిల్లా కేంద్రంగా ఏర్పాటు జరిగితే జయశంకర్ జిల్లాలోని కొన్ని మండలాలు ములుగులో కలుస్తాయని, భూపాలపల్లికి అతి సమీపంలో ఉన్న పరకాలను విలీనం చేయడం వల్ల జిల్లా కేంద్రంగా పరకాలను చేయాలని వ్యాపారస్తులు ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ... తన సాయశక్తులా కృషి చేస్తానని, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పరకాలపై చాలా అనుకూలంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు బండి సారంగపాణి, భీముడి నాగిరెడ్డి, దామెర మొగిలి, మడికొండ సంపత్, శ్రీనివాస్, బండి రవి తదితరులు ఉన్నారు.